క్లుప్తంగా

వైభవంగా బ్రహ్మోత్సవాలు


స్వామివారికి పల్లకీసేవ

ఆమనగల్లు: కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో బ్రహ్మోత్సవాలు రెండో రోజు ఆదివారం ఘనంగా జరిగాయి. నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ నేతృత్వంలో అర్చకులు నర్సింహమూర్తి, శ్రీమన్నారాయణ, వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో హోమం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, లలితా సహస్ర నామ పారాయణం నిర్వహించారు. ఉత్స వాల్లో మార్కెట్ చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంక టేశ్, మాజీ సర్పంచ్ జీఎల్ఎస్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ రామ కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

తుర్కయంజాల్: పురపాలక సంఘం అభివృ ద్ధికి కట్టుబడి ఉన్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాగన్న గూడలోని సూరజ్‌నగర్ ఫేజ్–3లో నూతనం గా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమం లో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ, కొత్తకుర్మ మం గమ్మ, గుండ్లపల్లి ధన్‌రాజ్ గౌడ్, సామ భీం రెడ్డి, పుల్లగుర్రం విజయానంద రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

బడంగ్‌పేట్: నేరాల నియంత్రణలో సీసీ కెమె రాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని మాజీ మం త్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ గుర్రంగూడలో గడ్డం ఎన్‌క్లేవ్–1లో సీసీ కెమెరా లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారం భించారు. బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం: లయన్ ఇంటర్నేషనల్, రంగా రెడ్డి హెల్త్ కేర్, వైష్ణవి డెంటల్ ఆస్పత్రులు సం యుక్తంగా ఆదివారం శేరిగూడలో నిర్వహిం చిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. డాక్టర్ తేజస్వినిరెడ్డి ఆధ్వర్యంలో నిపుణులైన సిబ్బంది.. 196 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనం తరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో వైద్యులు రోజస్వినిరెడ్డి, పవన్‌కల్యాణ్‌రెడ్డి, మదన్, నర్సింహులు, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, లయన్ క్లబ్ సభ్యుడు రాంచంద్రారావు, అశోక్, యాదగిరి, మల్లేశ్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు ప్రతాప్, ముత్యాల మహేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించ తలపె ట్టిన సీసీరోడ్లు, భూగర్భ మురుగు కాల్వల నిర్మాణ పనులను ఆదివారం మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభిం చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచం ద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడు నర్సింహ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య, నాయకులు సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీశైలం, నర్సింహ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మొయినాబాద్: యువత క్రీడల పట్ల ఆసక్తి పెం చుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని మేడిపల్లి మాజీ ఎంపీటీసీ కె.వెంకటేశ్ అన్నా రు. మండల పరిధిలోని మేడిపల్లిలో మాజీ ఎం పీటీసీ, గ్రామస్తులు సురేందర్, జంగయ్యల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిం చారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో శ్రీకాం త్ జట్టు విజయం సాధించగా, రాజు జట్టు రెం డో స్థానంలో నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

షాపింగ్ కాంప్లెక్స్ కలేనా?


కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అప్పటి కేంద్రమంత్రి దత్తాత్రేయ

దుకాణ సముదాయ నిర్మాణం కలగానే మిగిలింది. సుమారు తొమ్మిదేళ్ల క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ.. ఇప్పటి వరకు కాంప్లెక్స్ నిర్మాణం కొలిక్కి రాకపోవడంతో చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

- ఉపాధి కోసం చిరువ్యాపారుల ఎదురు చూపు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆమనగల్లు: అప్పటి వరకు రహదారికి ఇరువైపులా చిన్నచిన్న దుకాణాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందిన వారికి, రోడ్డు విస్తరణ పనులు రోడ్డున పడేలా చేశాయి. దీంతో ఏం చేయాలో తెలియక దుఃఖసాగరంలో వారికి మేమున్నామంటూ నాటి పాలకులు.. కంటి తుడుపు చర్యగా దుకాణ సము దాయం ఆశచూపారు. పట్టణంలోని మండల పరి షత్ కార్యాలయం చుట్టూ షాపింగ్ కాంప్లెక్ నిర్మాణం అంటూ.. తొమ్మిదేళ్ల క్రితం హడావుడి చేశారు. శంకుస్థాపన సైతం చేశారు. కానీ నేటి వరకు కాంప్లెక్స్ నిర్మాణం కాదుకదా.. కనీసం పునాది రాయి కూడా పడలేదు. ప్రభుత్వాలు, పాల కులు మారారు. కానీ దుకాణం గురించి పట్టించు కునే వారే కరువయ్యారు.

రోడ్డుకు ఇరువైపులా..

పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా చిన్న చిన్న డబ్బాలు, దుకాణాలతో చిరు వ్యాపారులు జీవనోపాధి పొందేవారు. 2015 ఏప్రిల్‌లో హైదరా బాద్ శ్రీశైలం రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి, రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా.. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించారు. దీం తో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చేసేది లేక షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ నాటి ప్రజాప్రతినిధులకు వ్యాపారులు విన్నవించారు.

తీర్మానం

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి అప్పట్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో నాటి జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, ఎంపీపీ లలితల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. అప్పటి మండల పరిషత్ కార్య వర్గం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకువచ్చారు.

శంకుస్థాపన

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 2016లో నాటి కేం ద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణరావ్, ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. టెండర్ ప్రక్రియను ప్రారం భించారు. దీంతో తమ ఇబ్బందులు తీరతాయని భావించిన చిరు వ్యాపారులకు అధిక డిపాజిట్లు, అద్దెల నిర్ణయం తలనొప్పిగా మారింది. దీనిని వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించడంతో టెండర్ ప్రక్రియ నిలిచిపోయింది. నిర్మాణం ఆగిపోయింది.

దుకాణం ఇస్తే.. కేసు ఉపసంహరణ

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరుతూ చిరు వ్యాపారులు ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లను కలిసి వినతిపత్రాలు అందజేయగా.. 'మీరు కోర్టును ఆశ్రయించడంతోనే నిర్మాణం ప్రక్రియ నిలిచిపోయిందని, కోర్టులో కేసు ఉం డగా నిర్మాణం ఎలా జరుగుతుందని' పలువురు అధికారులు వ్యాపారులను ప్రశ్నిస్తు న్నారు. దీంతో తమకు షాపులు కేటాయిస్తే కేసును ఉపసంహరించుకుంటామని వ్యాపా రులు స్పష్టంచేస్తున్నారు.

ఘనంగా నృసింహుడి కల్యాణం


స్వామివారి కల్యాణం జరిపిస్తున్న పురోహితులు


ఉత్సవంలో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కసిరెడ్డి

ఉత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు: లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో ఆదివారం.. ఆలయ ధర్మకర్తలు గూడ యాదగిరి, నర్సింహయ్య శాస్త్రి, శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణరావ్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రె డ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి, పీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, మిషన్ బగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, గిడ్డం గుల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ రజనీ, మాజీ ఎంపీపీ సీఎల్. శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్మసత్యం, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజుబుర్ రెహ్మాన్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం


జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పరమేశ్.. పీఆర్టీయూ వ్యవస్థా పకుడు సామల యాదగిరి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెం డాను ఆవిష్కరించి మాట్లాడారు. 1971లో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, వివక్షతను గుర్తించి, సమాన హక్కుల సాధనకు.. యాదగిరి సంఘాన్ని స్థాపిం చారని తెలిపారు. అనంతరం సంఘంలో వివిధ హోదాల్లో పనిచేసి, ఉపాధ్యాయులుగా ఉద్యోగ విర మణ పొందిన బుగ్గరాములు, గోవర్ధన్ యాదవ్ లను సన్మానించారు. సంఘం మహేశ్వరం మండల శాఖ అధ్యక్షుడు జానకిరామ్, మంచాల, ఇబ్రహీం పట్నం మండలాల ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, చంద్రశేఖర్, బాలేశ్వర్, జమీర్, రవి ఉన్నారు.

యువత సమాజ సేవలో ముందుండాలి


క్రికెట్ టోర్నీ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మంచాల: యువత క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి, పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండమోని జయమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధి ఆరు ట్లలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ ప్రారం భించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువత క్రమ శిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు ఆటల్లో రాణిం చాలని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఎల్లేష్, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శిల్ప, నాయకులు రమాకాం త్‌రెడ్డి, బాష, పండరినాథ్, వెంకటేశ్, యాదయ్య, నరేందర్‌రెడ్డి, జంగయ్య, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

12న లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర రావ్ ఈ నెల 12న ఆమ నగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, కేశంపేట మండలాల్లో పర్యటించనున్నారని లయన్ ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్ఓ పాష ఒక ప్రకటనలో తెలిపారు. కడ్తాల్‌లో క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రం, కేశంపేట మండలం పాటిగడ్డలో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఆయన ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనున్నారని వెల్లడించారు.

సేవాలాల్ జయంతికి ఏర్పాట్లు

ఆమనగల్లు: కడ్తాల్ మండల కేంద్రంలో ఈ నెల 15న సేవాలాల్ జయంతి నిర్వహిస్తున్నామని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్ నాయక్, గిరిజన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్, జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయ క్‌లు తెలిపారు. వేడుకలకు భారీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆది వారం సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడు తూ.. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. జయంతి కార్యక్రమానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పత్యానాయక్, హీరాసింగ్, జవహర్‌లాల్ నాయక్, శంకర్‌నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

నందిహిల్స్ ఫేజ్‌-1 కార్యవర్గం ఎన్నిక

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి నందిహిల్స్ ఫేజ్–1 నూతన కార్యవ ర్గాన్ని ఆదివారం కాలనీవాసుల సమక్షంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.దుర్గయ్య, అధ్యక్షుడిగా అర్థం శ్రీని వాస్‌గుప్తా, కార్యదర్శిగా బట్టు శేఖర్, కోశాధికారిగా డి.శ్రీనివాసాచారి, ఉపా ధ్యక్షులుగా కే.వెంకటయ్య, కే.మహేందర్, సంయుక్త కార్యదర్శులుగా ఏ.స్వా తిరెడ్డి, జి.లక్ష్మణ్, సలహాదారులుగా కే.జగన్‌మోహన్‌రావు, జే.బాల్‌రాజు, కే.శంకర్, కార్యనిర్వాహక సభ్యులుగా వీ.శ్రీనివాస్, జే.కిషోర్, కే.శ్రవణ్, వి.సురేశ్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2027 వరకు కొనసాగుతుందని సభ్యులు తెలిపారు.

ఎస్సీసెల్ మీర్‌పేట అధ్యక్షుడిగా శ్రీనివాస్

మీర్‌పేట: కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అనురా గ్‌నగర్ కాలనీకి చెందిన మాదరి శ్రీనివాస్‌ను నియమిస్తూ నియోజకవర్గ అధ్య క్షుడు ఖ్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ ఆదివారం నియామకపత్రం అందుకున్నారు. కార్పొరేషన్‌లో ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా నన్నారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో నాటి విద్యార్థులు

మాడ్గుల: రెండు దశాబ్దాల అనంతరం పాఠశాల వేదికగా పూర్వ విద్యార్థులు సందడి చేశారు. మం డల పరిధి కోల్కులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన బాల్య మిత్రులు.. ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసు కుంటూ కేరింతలు కొట్టారు. ఆప్యాయంగా పల కరించుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బుచ్చయ్య, రామనాథం, అనంత అచారి, సూర్య ప్రకాష్, జీవన్‌రావు, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

'ఫ్యూచర్‌సిటీ'కి విశ్వవ్యాప్త గుర్తింపు

- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న పారిశ్రామిక వేత్తలు
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


యాచారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: 'బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేయడానికి తీసు కొచ్చిన ఫార్మాసిటీని.. ఇచ్చిన మాట ప్రకారం రద్దు చేశాం. ఇదే ప్రాంతాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం' అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం పీఏసీఎస్ భవన సముదాయంలో రూ.58 లక్షలతో నిర్మించిన గోదాంను ఎమ్మెల్యే ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాచారం, కందుకూరు మం డలాల పరిధిలో ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్‌సిటీలో ప్రపంచ అగ్ర పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. వచ్చే ఐదేళ్ల కాలంలో ఈ ప్రాంతం ఊహించని అభివృద్ధి చెందుతుందన్నారు. ఫార్మాసిటీకి భూములి చ్చిన రైతులను ఆదుకుంటామని, ఇక నుంచి ఎకరా భూమిని కూడా తీసుకోనీ యమని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసిందని, అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని వెల్లడిం చారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి.. కొత్త పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి జాతరలో దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

రూ.10 కోట్లతో డీసీసీబీ భవనం

ఆదిబట్ల పీఎస్ ఎదురుగా రూ.వంద కోట్ల విలువ చేసే స్థలంలో రూ.10 కోట్లతో సకల సౌకర్యాలతో కూడిన డీసీసీబీ భవనాన్ని నిర్మిస్తామని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 14న నూతన భవనానికి భూమి పూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. యాచారం పీఏసీఎస్ భవన ప్రహరి నిర్మాణానికి రూ.25 లక్షలు మం జూరు చేస్తామని చెప్పారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, యాచారం పీఏ సీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీలు రాంరెడ్డి, శ్రీనువా స్‌రెడ్డి, రామకృష్ణ, బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు దాసు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అర్హులంద రికీ రూ.2 లక్షల రుణమాఫీ అవుతుందని, రైతు భరోసా అందుతుందని తెలిపారు. దండుమైలారం పీఏసీఎస్ పరిధిలో రూ.34 లక్షలతో నిర్మించిన 500 టన్నుల సామర్థ్యం గల గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, దండుమైలారం పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ కరుణా కర్, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, సీఈఓ ధన్‌రాజ్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. స్థానిక సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వారికి మైకు సౌకర్యం కల్పిం చక పోవడంతో పీఏసీఎస్ సీఈఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

అర్హులకు రుణమాఫీ

ఇబ్రహీంపట్నం రూరల్: రైతన్నలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఇబ్ర హీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి అన్నారు. మండల పరిధి పోచారం లో ఎంఎస్ఐ నిధులు కింద నాబార్డు, డీసీసీబీ సహకారంతో రూ.1.48 కోట్లతో నిర్మించిన 2వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాంను డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, డైరెక్టర్లు పాండురంగారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.